# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం
8 ఆగస్టు 2024

తెలంగాణ ప్రాంతీయం




## అభివృద్ధి పనులకు శ్రీకారం

### ఎమ్మెల్యే కాలే యాదయ్య మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి



**చేవెళ్ల ఆగస్టు 07(నినాదం న్యూస్):**
చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకరపల్లి పట్టణ కేంద్రంలో 20 లక్షల నిధులతో ప్రహరి గోడ నిర్మాణానికి శంకుస్థాపన 42 లక్షల నిధులతో సిసి రోడ్డు ప్రారంభోత్సవం అండర్ డ్రైనేజీ నిర్మానికి 11 లక్షల నిధులతో ప్రారంభించారు. పనులు సజావుగా జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, పురపాలక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌లో చేరిన టీఆర్ఎస్ నాయకులు**
చేవెళ్ల మండలంలోని రామన్న గూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లావణ్య, శంకరయ్య వారి అనుచరులు 200 మందితో కలిసి ఎమ్మెల్యే కాలలే యాదయ్య మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు జడ్పిటిసిలు కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.



## రోజూ120 మందికి

# పిల్లలకు వైద్య పరీక్షలు

### ఆర్.బి.ఎస్.కె. సేవలపై అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీహర్ష సమీక్ష

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు07(నినాదం)**
జిల్లాలో ఆర్.బి.ఎస్.కె బృందాలు ప్రతిరోజు కనీసం 120 మాది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోబుధవారం ఆర్.బి.ఎస్.కే సేవలు , ఎన్.సి.డి సర్వే పై సంబంధిత అధికారులతో కలెక్టర్ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల ఎదుగుదల, ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. వివిధ రకాల చికిత్సలు అవసరం ఉన్న పిల్లలను రిఫర్ చేసి ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గుండె, కాలేయం సంబంధిత సమస్యలు ఉన్న పిల్లలకు హైదరాబాదులో చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 30 ఏళ్ల పై వయసున్న వారి స్క్రీనింగ్ పక్కాగా నిర్వహించాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఏఎన్ఎం ఆధ్వర్యంలో ఎన్.సి.డి స్క్రీనింగ్ సజావుగా నిర్వహించి బీపి, షుగర్ ఉన్న రోగులను గుర్తించాలన్నారు. వైద్యాధికారి సూచనల మేరకు అవసరమైన చికిత్స అందించాలన్నారు.
ఈ సమావేశంలో డీఎంహెచ్వో ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



**ప్రతి నెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించాలి**
ప్రతినెల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను నిర్వహించాలని శ్రీ హర్ష తెలిపారు. జిల్లా కలెక్టరేట్ లో పాఠశాల సముదాయాల పనితీరు మెరుగుపంచడంపై బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో పాఠశాలల పనితీరు మెరుగుపరిచే దిశగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లోనే విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను అంచనా వేసి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీఈవో మాధవి, జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి పీఎం షైక్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన కంపెనీల దోపిడీని అరికట్టాలి

**- తెలంగాణ రైతు సంఘం**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్**

**జమ్మికుంట, ఆగస్టు 7 (నినాదం న్యూస్)**
ఆరుగాలం కష్టించి విత్తనాలను ఉత్పత్తి చేసే రైతులను అన్ని విధాల దోపిడీ చేస్తున్న బహుళ జాతి విత్తన కంపెనీల దోపిడీని అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో విత్తనోత్పత్తి రైతుల రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై సాగర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన ఉత్పత్తి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని,ఎలాంటి రక్షణ చట్టం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలకు విత్తనాలను అందిస్తున్న రాష్ట్రం మనదేనన్నారు. ఇక్కడి వాతావరణం సమ శీతోష్ణస్థితి కారణంగా విత్తనాలను గత రెండు దశాబ్దాలుగా ఉత్పత్తి చేస్తున్నాం న్నారు. విత్తన రైతులకు పటిష్ట చట్టం లేకపోవడం వలన విత్తన కంపెనీల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. 1966 లో చేసిన చట్టమే నేటికీ అమలు అవుతుందని, ఆనాడు విదేశాల నుండి దిగుమతి కోసం చేసిన చట్టమని ఇప్పుడు మనం ఎగుమతి చేసే స్థాయికి వచ్చామని పటిష్ట రైతు రక్షణ చట్టం అవసరం అన్నారు. రాష్ట్రంలో పత్తి విత్తనాలు వరి విత్తనాలు పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసే రైతులు ఉన్నారన్నారు. పంట నష్టపోయిన రైతులకు కంపెనీలే నష్టపరిహారం చెల్లించాలన్నారు. జర్మనేషన్ టెస్టు రైతుల ముందే చేయాలని డిమాండ్ చేశారు. లాభాలన్నీ కంపెనీలకు వెళితే నష్టాలు రైతులు అనుభవిస్తున్నారని తద్వారా విత్తనోత్పత్తి రైతులు ఆత్మహత్యలు కూడా ఈ కాలంలో బాగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.






## ప్రతి ఒక్కరూ

# చేనేత వస్త్రాలు ధరించాలి

### నేతన్నలకు ప్రభుత్వం అండగా ఉంటుంది : మంత్రి పొన్నం ప్రభాకర్

**భీమదేవరపల్లి ఆగస్టు 07 (నినాదం న్యూస్):**
ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం నాడు హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండ లం ములుకనూర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులు వృత్తిదారులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని చేనేత వస్త్రాలు ధరించి చేనేత వర్గాలకు సమాజం లో ప్రతి ఒక్కరూ ఆదరించాలని, మొదటి దశ తెలంగాణ ఉద్యమంలోనే మంత్రి పదవిని త్యాగం చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నీ మనం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చేనేత వృత్తి రక్షణకు సమాజంలో పద్మశాలిలు ఐక్యంగా ఉండి..ప్రభుత్వ నుండి మనకు రావాల్సిన హక్కులను సాధించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, ఆదరి రవీందర్, మాజీ మండల అధ్యక్షుడు ఊస కోయిల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# మండల ప్రజలకు, శంకర్ నాయక్‌కు ధన్యవాదాలు

## - నేటితో జడ్పిటిసి ల పదవి ముగింపు - జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి

**కేసముద్రం, ఆగస్టు 7 (నినాదం న్యూస్)**



గడిచిన ఐదు సంవత్సరాల్లో ప్రజలు తనకు రాజకీయంగా ఎదుగుటకు ప్రజా ప్రతినిధిగా పనిచేసే గొప్ప అవకాశాన్ని కల్పించారు అని ఈ ఐదు సంవత్సరాల్లో కష్ట నష్టాలను ఓర్చుకొని శక్తి వంచన లేకుండా ఉన్న తన పదవి కాలంలో ప్రతిక్షణం, తన పరిధులలో ప్రజా సేవ, అభివృద్ధి చేయడం కోసం తన వంతుగా తాపత్రా యపడ్డాను అని కేసముద్రం జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. నేటితో తన పదవి కాలం ముగియటంతో విలేకరుల సమావేశంలో మాట్లాడాతూ పై విధంగా తెలిపారు. సమాజాన్ని చైతన్య పరచడం ప్రజల హక్కులకు రక్షణగా ఉండటం, వారి సమస్యల పట్ల నిరంతరం స్పందించి జవాబుదారితనంగా వ్యవహరి ంచి మరింత బాధ్యతతో నిలబడ్డాను అనీ, భారత రాష్ట్ర సమితి మొట్టమొదటిసారిగా తనను ప్రజాప్రతినిధిగా నిలబెట్టి , గెలిపించి మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో ఉన్నతమైన అవకాశాన్ని కల్పించిన గొప్ప నాయకులు మాజీ శాసనసభ్యుడు భానోత్ శంకర్ నాయక్‌కి రుణపడి ఉంటానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ కారుడిగా పనిచేసిన తనకుకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపారస్తులు, మహిళలు, యువత, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలి స్టు మిత్రులు, కార్మికులు, కర్షకులు, స్వచ్ఛంద సంస్థలు, బంధుమిత్రులు, ఆత్మీయులు, స్నేహితులు, ప్రజా సంఘాలు, తనను వెన్ను తట్టి ప్రోత్సహించి ముందుకు నడిపిన వారినీ, వారి త్యాగాన్ని ఎప్పటికి మర్చిపోను అనీ, ప్రత్యక్షంగా పరోక్షంగా తన వల్ల ఎవరికైనా ఇబ్బంది జరిగితే మనస్పూ ర్తిగా క్షమించాలని శ్రీనాథ్ రెడ్డి కోరారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండ నిజాయితీగా కష్టపడి పని చేశాను అని, బి ఆర్ ఎస్ పార్టీ నాయకత్వాన్ని, ప్రజల్ని గౌరవిస్తూ ముందుకు పోయా ను అని ప్రతినిత్య నూతన ఉత్తేజం తో ప్రజాక్షేత్రంలో పనిచేశాను అని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంతో ముందుకు నడిచాను, అని భవిష్యత్తులో కూడా తనకు అందరి దీవెనలు సహాయ సహకారాలు సలహాలు, అందించాలని కోరుతూ మరో మారు మాజీ శాసన సభ్యులు శంకర్ నాయక్‌కు మండల ప్రజలకు రుణపడి ఉంటాను అని తెలుపుతూ ఉద్వేగ భరితంగా ప్రసంగించారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

## - కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, ఆగస్టు7 (నినాదం న్యూస్)**

పరిసరాల పరిశ్రమగా ఉన్నప్పుడే దోమలు రావడానికి ఆస్కారం ఉండదని కార్పోరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నేడు బుధవారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని చెరువుల వద్ద దోమల నివారణకు గాను రసాయనిక చర్యలు చేపట్టడం జరిగింది. కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చెరువుల పరిసరాల కాలనీవాసులు ఎప్పుడు తమ ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రధానంగా దోమల లార్వాల నివారణకు గాను గుంబుషీయా చేపలను చెరువుల్లోకి వదిలిపెట్టడం జరిగిందని సర్కిల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ అనీల్ కుమార్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో డీసీ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎమ్ హెచ్ ఓ మంజుల, ఏఎంసి నరసింహారెడ్డి, నాయకులు మల్లేష్ గౌడ్, బి.ఎన్ రాజు, యాదగిరి గౌడ్ ప్రేమ్ కుమార్, కాలనీవాసులు హరిబాబు, విద్యార్థులు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న సిబ్బందికి సన్మానం

**మునగాల,ఆగస్టు 7 (నినాదం న్యూస్):**

మునగాల మండల తహసిల్దార్ పనిచేసి బదిలీపై వెళ్తున్న సిబ్బందికి కార్యాలయ సహ ఉద్యోగులు బుధవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా మునగాల మండల తాహసిల్దార్ కార్యాలయంలో పనిచేసే బదిలీలపై వెళ్తున్న సీనియర్ సహాయకులు సంజీవరావు,ఎం.ఆర్.ఐ రాధ సర్వేయర్ సరిత జూనియర్ సహాయకులు శంకర్‌లను తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# బహుళ జాతి విత్తన కంపెనీల దోపిడీని అరికట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్రంలో ఉన్న విత్తన కంపెనీలు చట్ట విరుద్ధం గా వ్యవహరిస్తున్నాయన్నారు. ఉత్పత్తి ఒప్పందం కంపెనీ రైతులతో చేసుకున్నప్పుడు రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ ద్వారా డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు. కంపెనీలు ప్రమోటర్లను నియమించుకొని వారిద్వారా రైతులతో విత్తన ఉత్పత్తి సాగిస్తున్నా యన్నారు. విత్తన ఉత్పత్తి భూమిలో పనిచేయడం వలన చర్మవ్యాధులు, క్యాన్సర్, గుండె జబ్బులు వస్తున్నాయని, రైతుల నుండి సేకరించే విత్తనాలకు న్యాయమైన ధర నిర్ణయించకుండా కంపెనీలు దోపిడీ చేస్తున్నాయన్నారు రైతు నుండి విత్తనం సేకరించిన తర్వాత మూడు మాసాలైన డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. గద్వాల జిల్లాలో 50వేల ఎకరాలలో నాణ్యతలేని ఆడ,మగ విత్తనాలు ఇవ్వడం వల్ల రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారన్నారు. నాణ్యత లేని విత్తనాల మూలంగా ఏటా ఆరు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయి అన్నారు. తద్వారా రైతులు పెట్టుబడిని సైతం నష్టపోతున్నారని, 2014 నుండి మార్చి 24 వరకు వేల కేసులను విజిలెన్స్ శాఖ పట్టుకుందన్నారు. అయినప్పటికీ అధికారుల అండదండలతో కల్తీ విత్తన వ్యాపారం కొనసాగుతూనే ఉందన్నారు. రాష్ట్రాన్ని విత్తన గోదాముగా మారుస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విత్తన ఉత్పత్తి అభివృద్ధికి ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. విత్తన రైతుకు సాంకేతిక సలహాలు,వడ్డీ లేని రుణ సౌకర్యం కంపెనీలు కల్పించాలని డిమాండ్ చేశారు.పంట వేయడానికి ముందే విత్తన సేకరణ ధరను నిర్ణయించి అమలు చేయాలన్నారు.ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాలకు కంపెనీలే బాధ్యత వహించాలన్నారు. విత్తన రైతులకు పంటల బీమా, రైతు బీమా ప్రీమియం కంపెనీలే చెల్లించాలన్నారు. విత్తన రైతులకు శాస్త్రవేత్తలతో సమావేశాలు ఏర్పాటుచేసి ట్రైనింగ్ ఇప్పించాలన్నారు. మార్కెట్ కమిటీల ద్వారా విత్తనోత్పత్తి రైతులకు సలహాలు, సూచనలు, విత్తన నిల్వ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విత్తన రైతులకు పెట్టుబడికి అనుగుణంగా బ్యాంకులో సహకార సంఘాలు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్కూరి వాసుదేవ రెడ్డి, చల్లారపు తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు బాసిర సంపత్ రావు, గుండేటి వాసుదేవ్, సహాయ కార్యదర్శి శీలం అశోక్, జునూతుల జనార్ధన్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు చేలుపూరి రాములు, కాయిత లింగారెడ్డి,రమాదేవి, పిట్టల తిరుపతి, దాసరి మొగిలి, యుగంధర్ రెడ్డి, భీమిరే రాజు, చంద్రమౌళి, నంద రాజయ్య, రజిత, లతోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి విత్తన రైతు ప్రతినిధులు హాజరైనారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

## తహసీల్దార్ విజయ్ కుమార్

**కొడంగల్ ఆగష్టు 7 నినాదం న్యూస్:**



ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల తహసిల్దార్ విజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం కొడంగల్ మండలం రుద్రారం గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని, మురుగు కాలువలను, నర్సరీ, గ్రామంలోని పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలు స్వచ్ఛంగా, పచ్చదనంగా ఉంటేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతాయన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలని సూచించారు. పగటిపూట కుట్టే దోమల వల్ల డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలు తాయని, నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయన్నారు. ఇండ్లలో, పరిస రాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు ఆనంద్ రెడ్డి, వెంకటయ్య, గోపాల్ రెడ్డి, అంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన రిత్వికకు లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం

**కాప్రా /చర్లపల్లి ఆగస్టు 7: నినాదం న్యూస్,**



నాగారం శేరినిటీ మోడల్ హైస్కూల్లో 9వ తరగతిలో ప్రతిభ కనబరిచిన ఎం, రిత్వికా రెడ్డి కి చర్లపల్లి పారిశ్రామికవేత్తలు లయన్స్ క్లబ్ రెండవ గవర్నర్ విశ్వేశ్వరరావు సీనియర్ లైన్స్ క్లబ్ నెంబర్ ప్రముఖ పారిశ్రామికవేత్త జలంధర్ రెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువులలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తమ సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడిం చారు. చర్లపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రిత్విక రెడ్డికి 50వేల చెక్కును అందజేశారు. విద్యకు పేదరికం అడ్డు రాకూడదు అన్నారు, ఎంతోమంది చదువుకున్న విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలు స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నెంబర్లు రామచంద్రారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి తులసిరెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి దామర పెల్లి నరసింహారెడ్డి, పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించినందుకు ధన్యవాదాలు తెలిపిన దామర పెల్లి నరసింహారెడ్డి, ఈ కార్యక్రమం లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# మైసమ్మ ఆలయంలో ఉద్యోగులు బదిలీ

**మహేశ్వరం, ఆగస్టు 7 (నినాదం న్యూస్)**

కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని తెలంగాణ రాష్ట్రంలోని పేరు ప్రఖ్యాతిగాంచిన శ్రీ మైసమ్మ దేవత శివాలయ రామాలయ దేవస్థానంలో పని చేయుచున్న నలుగురు (4)సిబ్బంది, ఇద్దరు సీనియర్ అసిస్టెంట్‌లు బోడ్య నాయక్, కనకదుర్గ దేవాలయం, అమీర్ పేట్, పి. మల్లేష్ పెద్దమ్మ దేవాలయం జూబ్లీహిల్స్ ఇద్దరు జూనియర్ అసిస్టెంట్‌లు జి.దేవేందర్ రెడ్డి, రామలింగేశ్వ స్వామి దేవస్థానం, రమేశ్వరం, రాయికల్, జి. రమాదేవి ఆంజనేయ స్వామి దేవస్థానం, కర్మన్ ఘాట్‌కు బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో పౌండర్ ట్రష్టి లక్ష్మి శిరోళి, ఈఓ స్నేహలత, రామావత్ పంతు భాస్కర్ నాయక్, ఉప ప్రధాన అర్చక మాదారం యాదగిరి, సిబ్బందిలతో ప్రత్యేక అభినందనలు తెలుపుతూ పూలమాలలు వేసి వారికి ఘనంగా సత్కరించారు వారు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ సీనియర్ చంద్రయ్య , రాములు, శ్రీనివాసులు, జూనియర్ శ్రవణ్ కుమార్, విజయ్ కుమార్, మహేష్, పత్యనాయక్, హర్షవర్ధన్ వెంకటేష్, ఆనంద్, సంతోష్, బానుప్రకాష్,రవీందర్ ,కృష్ణయ్య, బిబిచారి, డిఎస్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

**రోడ్ల ప్యాచ్ వర్క్ ప్రారంభించిన మేయర్**







**కుత్బుల్లాపూర్, ఆగస్టు 7 (నినాదం న్యూస్)**

వర్షాకాలం దృష్ట్యా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగించకుండా ధ్వంసమైన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి అధికారులకు గుత్తేదారుకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛధనం - పచ్చధనం కార్యక్రమంలో మేయర్ ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ రామకృష్ణారావు, కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, గాజుల సుజాత, ఆవుల పావని జగన్ యాదవ్, ప్రజాప్రతినిధులతో కలిసి 16,15వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్, 13వ డివిజన్ శ్రీనివాస హౌసింగ్ సొసైటీ కాలనీలలో రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షా కాలం దృష్ట్యా కార్పోరేషన్ పరిధిలో రోడ్లపై వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను నందిత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు,బాలాజీ నాయక్,కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, వాణీ స్టీఫెన్ పాల్,సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి,ఆవుల జగన్ యాదవ్,చంద్రగిరి సతీష్,నాగరాజ్ యాదవ్, భైండ్ల నగేశ్,తులసి అశోక్,తలారి సాయి ముదిరాజ్,సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,సీనియర్ నాయకులు,స్థానిక ఆయా డివిజన్ కాలనీ వాసులు, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్



**మునగాల,ఆగస్టు 7 (నినాదం న్యూస్):**

మునగాల మండల కేంద్రంలో మండల స్పెషల్ ఆఫీసర్ శిరీష బుధవారం స్థానిక మోడల్ స్కూల్లో ఇంకుడు గుంటలకు ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా నిర్మించిన భవనాన్ని పరిశీలించారు. ఈ వెంట స్థానిక తహసి ల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో,ఎంపీఓ, పిఎస్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు

# రాంబాబు సంతాప సభను జయప్రదం చేయండి

**- పూర్వ విద్యార్థుల సంఘం**

**మునగాల,ఆగస్టు 7 (నినాదం న్యూస్):**

మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1978 వ సంవత్సరంలో పదవ తరగతి విద్యను పూర్తి చేసిన పెరంబుదూర్ రామకృష్ణ అలియాస్ రాంబాబు,మండల కేంద్రంలో మెడికల్ షాపు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తూ గత నెల 25న మండల పరిధిలోని తాడువాయి గ్రామ శివారులో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనలో తీవ్రంగా గాయపడి మరణించగా వారి సంస్మరణనార్థం వారి స్నేహితులు మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1978 వ సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 8న మండల కేంద్రంలోని స్థానిక వాసవి భవన్ నందు సంతాప సభ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పూర్వ విద్యార్థుల సంఘం బాధ్యులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సంతాప సభకు 10వ తరగతి పూర్వ విద్యార్థులు, కుటుంబ సభ్యులు,స్నేహితులు బంధుమిత్రులు రాజకీయ పార్టీల నాయకులు, మండలంలోని ఆర్ఎంపి, పిఎంపీలు, మెడికల్ షాపు యజమానులు హాజరై రామకృష్ణకు నివాళులర్పించవలసిందిగా వారు కోరారు.

# మల్యాల ఘనంగా చేనేత దినోత్సవం

**మల్యాల, ఆగస్టు 7 (నినాదం న్యూస్)**

జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని మల్యాల మండల కేంద్రంలోని ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పద్మశాలి కుల బాంధవులు చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత వృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న స్థానికుడు వడ్లకొండ మల్లేశం ను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం ఇటీవల నిర్మించిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి స్టీల్ రైలింగ్స్ తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేసిన ముత్యంపేట మాజీ ఉప సర్పంచ్ కొండబత్తిని త్రినాథ్ , ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి టైల్స్ నిర్మించిన ముత్యంపేట గ్రామానికి చెందిన బాలే నవీన్ లను ను ఈ సందర్భంగా పద్మశాల సంఘం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భోగ రాజలింగం, పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్ పద్మశాలి సంఘం నాయకులు గాజుల రాములు, బొట్ల ప్రసాద్ , దూస నాగభూషణం, గాజుల జనార్ధన్, భలే హనుమండ్లు, తాటిపాముల శ్రీహరి,గాజుల మల్లేశం, తాటిపాముల శ్రీహరి, భోగరాజు, అర్షనపెల్లి రాజనర్సు , మ్యాన గణేష్ , బాలే సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# 9వ జాతీయ ఓబీసీ మహా సభలో జిల్లా బీసీ నాయకులు



**కరీంనగర్, ఆగస్టు 7(నినాదం న్యూస్)**

ఆగస్టు 7న అమృత్ సర్ లో జరిగిన 9వ జాతీయ ఓబీసీ మహా సభలో కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ,ఆగస్టు 7 ఓబీసీల తలరాత మార్చిన రోజు అని అన్నారు. మండల కమిషన్ కృషితోనే ఓబీసీ లకు రిజర్వేషన్లు వచ్చాయని గుర్తుచేశారు. అందుకు ప్రతి సంవత్సరం అదే రోజున జాతీయ ఓబీసీ మహా సభలను నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి 50 శాతం నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్,రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల సురేందర్, నాయకులు బోనేల భాస్కర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఎన్నికలు

**అల్వాల్, ఆగస్టు 7 (నినాదం న్యూస్)**

అల్వాల్ నారాయణ పాఠశాలలో విద్యార్థుల క్యాబినెట్ ఎన్నిక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్వాల్ ఎస్సై సురేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం పురుషోత్తంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా నాగలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు నాగలక్ష్మి, శైలజ, రామకృష్ణ పాఠశాల పిటి వంశీకృష్ణారెడ్డి, విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బంగారం దొంగతనం నెపంతో

# దళిత మహిళపై పోలీసుల థర్డ్ డిగ్రీ

**- పోలీసులను డిస్మిస్ చేయాలి - సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి : కెవిపిఎస్**



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 07 (నినాదం న్యూస్)**

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ కాజీ పేట మండలం ఆర్ ఈ సి కేంద్రం లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరు గంటి సాంబయ్య అధ్యక్షత న నిరసన తెలుపడం జరిగినది. ఈ కార్యక్రమంలో కె వి పి ఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ పాల్గొని మాట్లాడుతూ షాద్ నగర్‌కు చెందిన దళిత మహిళ సునీత ఇంటి పక్కన గల నాగేందర్ అనే వ్యక్తి ఇంట్లో బంగారం దొంగిలించిందనే నెపంతో రాత్రి 8 గంటల సమయంలో పోలీస్ స్టేషన్ పట్టుకొచ్చి పిలిపించి పురుష పోలీసులు చీర విప్పి నెక్కర్ తొడిగి మరీ కర్రలతో కొట్టడం సిగ్గుచేటైన దుర్మార్గ మైన చర్య అని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు.షాద్ నగర్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డితో పాటు నలుగురు పోలీసులు దొంగతనం పేరు మీద తన భర్త భీమయ్యను మొదట్లో కొట్టి వదిలేసి తన చిన్న కుమారుడు మైనర్ బాలుడు తొమ్మిదో తరగతి చదువుతున్న జగదీష్ ను సైతం కర్రలతో కొట్టడం చాలా బాధాకరమైన విషయం. ఒకే కుటుంబంలో భర్త, భార్య కుమారుడు, ముగ్గురిని వదలకుండా చితక బాధారని బాధిత దళిత మహిళను ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఒక స్త్రీగా తాను చెప్పలేని చోట కొట్టారని, దెబ్బలు తట్టుకోలేక దాహం వేస్తే నీళ్లు తాగించి మరీ కొట్టారని బూటు కాళ్లతో తొక్కి బెల్ట్ లతో చితకబాధారని చెప్పారు.నేరం ఒప్పుకోవాలంటూ కన్నతల్లి ముందే కుమారుడు జగదీష్ ను చిత్రహింసలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారం దొంగతనం జరిగిందని అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు నిర్ధాక్షిణ్యంగా ఓ దళిత మహిళను మగ పోలీసులు చిత్రహింసలకు గురి చేశారు. నిజం ఒప్పుకోవాలని తన కన్న కొడుకు ముందే తల్లి కొడుకులను దారుణంగా కొట్టారని, కొట్టిన దెబ్బలకు స్పృహ తప్పి మూర్ఛపోగా పోలీస్ స్టేషన్ ఆవరణలోని ఫిర్యాదుదారుడితో బాధితురాలి తలకు, కాళ్లకు జండ్ బామ్ వ్రాయించారు.ఫిర్యాదుదారుడి కారులోనే బాధితులను అర్ధరాత్రి ఇంటికి హుటాహుటిన తరలించారు. ప్రస్తుతం దెబ్బలు తిన్న మహిళ తీవ్ర అస్వస్థతతో ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సునీత భీమయ్య దంపతులను పోలీసులు ఓ దొంగతనం ఆరోపణలపై అదుపులోకి తీసుకున్నారు. పక్కింట్లో నివాసముంటున్న నాగేందర్ అనే వ్యక్తి వీరిపై గత నెల 24వ తేదీన షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తమ ఇంట్లో బంగారం దొంగతనం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి మరో నలుగురు పోలీసు సిబ్బంది రఫీ, మోహన్ లాల్, కరుణాకర్ ,అఖిల, అనే మొత్తం ఐదు మంది పోలీసులు సునీత భీమయ్య దంపతులను మొదట అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత భర్త భీమయ్యను వదిలేసిన పోలీసులు కుమారుడు 13 ఏళ్ల జగదీష్ తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు తల్లి కొడుకులను అదుపులోకి తీసుకొని పోలీసులు తమదైన శైలిలో ఇంటరాగేషన్ చేశారు. డిఐ రాంరెడ్డి సునీతను చిత్రహింసలకు గురి చేసినట్టు బాధితురాలు పేర్కొంది పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చిన రాత్రి తనను బట్టలు విప్పించి, కాళ్ల మధ్యన కర్రలు పెట్టి బూటు కాళ్లతో తొక్కుతూ, చీర విప్పించి చెడ్డి తొడిగించి మరి కన్న కొడుకు జగదీష్ ముందే చితకబాదారని, దొంగతనం ఒప్పుకోకపోవడంతో ఆమె కొడుకు అయిన జగదీశ్వర్ ను కూడా అరికాళ్ళపై రబ్బర్ బెల్ట్ తో కొట్టినట్టు బాధితులు పేర్కొన్నారు. కొడుతున్న దెబ్బలకు తాళలేక పోయానని బాధిత మహిళ పేర్కొన్నట్లు చెప్పారు. దళిత మహిళ సునీత పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సంఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సీఐ రామ్ రెడ్డి మరో నలుగురు కానిస్టేబుళ్లను తక్షణమే డిస్మిస్ చేయాలని, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఆ కుటుంబానికి ఎక్స్ గ్రేషియో అందించాలని,ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడ పాక రాజేందర్,జిల్లా కమిటీ సభ్యులు గబ్బేట రాంకుమార్,వేల్పుల రవి,రేణుకుట్ల చందర్, నకరకంటి సుఖర్ణ , జోగు అనిత,సురేష్ ,కోమల తదితరులు పాల్గొన్నారు.

## మారుతి నగర్ కాలోనిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**- టిపిసిసి ప్రధాన కార్యదర్శి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి**



**మహేశ్వరం, ఆగస్టు 7 (నినాదం న్యూస్)**

ప్రజలకు సమస్య తలెత్తకుండా చూడాలని, 28 వ డివిజన్ శ్రీ మారుతి నగర్ కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని టిపిసిసి ప్రధాన కార్యదర్శి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ మండలం శ్రీ మారుతి నగర్ కాలనీ, చంద్ర విహార్ కాలనీ, వసంత్ విహార్ 1,2 కాలనీలు, ప్రెస్ కాలనీ లలో అంతర్గత మురుగు నీటి, సిసి రోడ్ల పనులను ముఖ్య అతిథులుగా హాజరై టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ప్రారంభించారు. అనంతరం స్థానిక నాయకులు పెద్దలు అభిమానులు కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి మేయర్, డిప్యూటీ మేయర్ ను శాలువ తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేటర్లు సుర్ణగంటి అర్జున్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ బిక్కు నాయక్, నాయకులు గట్టు బాలక్రిష్ణ, నరేష్, ప్రదీప్, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం

**- ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి - నిల్వ నీటిని తొలగిస్తున్న అధికారులు**

**కారేపల్లి, ఆగస్టు 07 (నినాదం న్యూస్):**

కారేపల్లి మండల కేంద్రంలో బుధవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి గ్రామంలో పలు విధులలో రహదారులపై నిల్వ ఉన్న నీటిని రహదారులకు ఇరువైపులా కచ్చా కాలువలను తవ్వించి నీటిని తొలగించారు. మురికి నీరుని తొలగించాలని, నీటి నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని పలువురికి సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపు లక్ష్యంగా గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలడానికి కారణాలు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్ఫలితాల గురించి తెలియజేశారు. పలు విధులను ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, మండల తహసిల్దార్ సంపత్ కుమార్,ఎంపీడీవో రమేష్, పంచాయతీ కార్యదర్శి భూక్య తిలక్ కిషోర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పల్లె శ్రీనివాస్ గౌడ్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటు

**శ్రీనివాస్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన గంగాడి కృష్ణారెడ్డి**

**జమ్మికుంట, ఆగస్టు 7 (నినాదం న్యూస్)**

హుజురాబాద్ పట్టణం ఇప్పల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు పల్లె శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఉదయం అకాల మరణం చెందడం పట్ల బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. బిజెపి శ్రేణులతో కలిసి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఇప్పల్ నర్సింగాపూర్ గ్రామంలో శ్రీనివాస్ గౌడ్ పార్థివదేహానికి పార్టీ జెండా కప్పి ఘన నివాళులు అర్పించారు.శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని , సంతాపాన్ని తెలియజేసారు.కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తో పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, బీజేపీ నాయకులు కొట్టే మురళీ కృష్ణ, సింగిరాల రామరాజు,తూర్పాటి రాజు అజార్ యల్ల సంజీవ రెడ్డి, యాంశని శశిధర్,సబ్బనీ రమేష్, గంగిశెట్టి ప్రభాకర్ , కోలిపాక శ్రీనివాస్,చింత శ్రీనివాస్, పడాల కొమురయ్య, దండ సమ్మిరెడ్డి,నరాల రాజశేఖర్, ,నాగరాజు,నగేష్, హృత్విక్ తదితరులు పాల్గొన్నారు.



## ఖాజీపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



**కరీంనగర్, ఆగస్టు 7(నినాదం న్యూస్ )**

కోత్తపల్లి మండలంలోని ఖాజీపూర్ ఎస్డిఎఫ్ నిధుల ద్వారా ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ హై మాస్ట్ లైట్స్ పనులకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని పూజ చేసి,అనంతరం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ కాళిదాస్ , సెక్రెటరీ భాగ్యలక్ష్మి ,మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు అవుడగోని శ్రీనివాస్ గౌడ్ తజామాజీ సర్పంచులు సుంకే రాజు,శేఖర్ రావు, నాయకులు పెట్టేం లక్ష్మీ నారాయణ, కోడూరి శ్రీనివాస్, స్.తిరుపతి, జి.మల్లేశం, అంజన్న,మనోహర్, దవాప్రభాకర్, శేఖర్, శ్రీనివాస్,గణేష్, వెంకన్న,రమేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్ష బరిలో బుడిగె శ్రీకాంత్

**ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండి యువతకు అండగా నిలుస్తా**

**జమ్మికుంట, ఆగస్టు 7 (నినాదం న్యూస్)**



జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా బుడిగే శ్రీకాంత్ బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ జమ్మికుంట మండలానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు, యువతి యువకుల మద్దతుతో జమ్మికుంట అధ్యక్ష బరిలో ఉన్నానని మీరందరూ కలిసి నాకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.తాను గతంలో విద్యార్థి నాయకునిగా, విద్యార్థుల సమస్యల పట్ల తలపెట్టిన ప్రతీ కార్యక్రమంలో పాల్గొని, నాటి నుంచి నేటి వరకు ఎంతైతే బాధ్యతతో పనిచేస్తున్నానో అంతే అకుంటిత దీక్షతో యువతి యువకుల సమస్యలు తీర్చడంలో, వారికి అండగా నిలబడడంలో ముందు వరుసలో ఉంటానని పేర్కొన్నారు. జమ్మికుంట మండల పట్టణ యువతీ యువకుల చిరకాల కోరిక అయినటువంటి మినీ స్టేడియం నూ జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేయడానికి అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి, ఇక్కడ ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని, తద్వారా యువతి యువకులు క్రీడారంగంలో ఈ ప్రాంతం నుండి రాష్ట్రస్థాయికి, జాతీయస్థాయికి వెళ్లే ఆస్కారం ఉందని తెలిపారు. అదే విధంగా, జమ్మికుంట మండల పట్టణ ప్రాంత యువతి యువకులకు ఏ సమస్య ఉన్న తక్షణమే స్పందించి, ఆ సమస్యను పరిష్కరించే విధంగా ఒక హెల్ప్ సెంటర్‌ను ఏర్పాటు చేసి అందరికీ అందు బాటులో ఉంటానని తెలిపారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఎన్నికలు జరుగుతున్న సంద ర్భంగా యువతి యువకులకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ వారి సమస్యలను వెంటనే నెరవేర్చగల సామర్థ్యం ఉన్న యువ నాయకు లను ఎన్నుకోవాలని యువతి యువకులందరినీ కోరారు. ఈ ఎన్నిక ఐ వై సి యాప్ ద్వారా ఉంటుందని యువతి యువకులందరూ ఎన్నికల్లో పాల్గొని కీలక పాత్ర పోషించాలని కోరారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఏడు ట్రాక్టర్ల పట్టివేత

- ట్రాక్టర్ యజమానులు డ్రైవర్ల పై కేసులు నమోదు చేసిన పోలీసులు
- అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు
- జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి



**జమ్మికుంట, ఆగస్టు 7 (నినాదం న్యూస్) :**జమ్మికుంట మండలంలోని మానేరు పరివాహక ప్రాంతం నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఏడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని వాటి యజమానులపై డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ వర గంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సీఐ తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూలం వేణు చేపూరి మహేందర్ ఛీ పరశురాములు బొమ్మ దేని ప్రవీణ్ కుమార్ చెందిన ట్రాక్టర్లతోపాటు మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన ముంజాల తిరుపతి వేల్పుల తిరుపతి చంద్రగిరి కుమార్ లకు సంబంధించిన ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని సిఐ తెలిపారు.

## రోడ్ ఎక్కిన హైవే నిర్వాసితులు



**కోరుట్ల, ఆగస్టు 07 (నినాదం న్యూస్):** నేషనల్ హైవే బై పాస్ రోడ్డు వెళ్తున్న కోరుట్ల పట్టణంలో విలీనమైన యెకిన్ పూర్ భూములకు అర్బన్ మార్కెట్ వాల్యూ ప్రకారం ఇవ్వాలని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల ఆర్డిఓ కార్యాలయం ముందు జాతీయ రహదారిపై భూ నిర్వాసితులు రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. కోరుట్ల పట్టణంలో తమ గ్రామాన్ని విలీనం చేసిన భూములకు మార్కెట్ రేటు మాత్రం రూరల్ ప్రాంతాలకు ఇచ్చినట్లుగా లెక్కిస్తు తమకు అన్యాయం చేస్తున్నారని, తమకు అర్బన్ వాల్యూ ప్రకారం నష్టపరిహారం ఇవ్వకుంటే మా భూములు ఇచ్చేది లేదని నిర్వాసితులు ఆందోళన చేశారు. ఎవరు నష్టపోకుండా చర్యలు చేపడతామని ఆర్డీవో ఆనంద్ కుమార్ , డిఎస్పీ ఉమ మహేశ్వర్ నిర్వాసితులకు హామీ ఇవ్వడంతో వారు అందువల్ల విరమించారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడి మృతి

శ్రీనివాస్ మృతితో శ్రీరాములపల్లి గ్రామంలో విషాదం

**జమ్మికుంట, ఆగస్టు 7 (నినాదం న్యూస్) :** ఆర్టీసీ బస్సు వెనక భాగం తగిలి ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం ఇల్లంతకుంట మండలంలో చోటు చోటు చేసుకుంది..వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం లోని శ్రీ రాములపల్లికి చెందిన బొద్దుల శ్రీనివాస్( 38) ద్విచక్ర వాహనంపై హన్మకొండ కి వెళ్తుండగా కనగర్తి గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు వెనక భాగం బలంగా తగిలి తీవ్ర గాయలైన శ్రీనివాస్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. బొద్దుల శ్రీనివాస్ అకాల మరణంతో శ్రీ రాములపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శ్రీనివాస్ కి భార్య అనూష తో పాటు 6 సంవత్సరాల అమ్మాయి కూడా ఉంది..శ్రీనివాస్ పేద కుటుంబం కావడంతో ఉపాధి కోసం జమ్మికుంట లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సమీపంలో జిరాక్స్ నడుపుతూ కుటుంబ పోషణ సాగిస్తున్నాడు.. కొన్ని రోజులు ప్రవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా కూడా పనిచేసి చేశాడు.. కుటుంబ పెద్ద అకాల మరణం చెందడం కూతురు కూడా చిన్న వయస్సు లో ఉండడం కుటుంబ పోషణ ఇబ్బంది కారణంగా ఉంటుందని ప్రభుత్వం శ్రీనివాస్ కుటుంబాన్ని ఆర్థిక ఆదుకోవాలని, ఆర్టీసి సంస్థ నుండి నష్టపరిహారం ఇప్పించాలని స్థానికులు బంధువులు కోరుతున్నారు..

# ఆయిల్ ఫాం ప్లాంటేషన్లో సిద్దిపేట కలెక్టర్ మను చౌదరి

- ఆయిల్ ఫాం మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్
- పాల్గొన్న వ్యవసాయ శాఖ అధికారులు



**హుస్నాబాద్/భీమదేవరపల్లి ఆగస్టు 7 (నినాదం న్యూస్) :** హుస్నాబాద్ నియోజకవర్గంలో జిల్లాల్ల గడ్డలో రైతు వీరన్న 30 ఎకరాల్లో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ చేస్తున్నారు.. జిల్లా టార్గెట్ 4 వేల ఎకరాలుగా ఉంది.. ఒక హుస్నాబాద్ లోనే 4 వేల ఎకరాలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.. ఆయిల్ ఫాం కల్టివేషన్ ద్వారా రైతులు ఎదుర్కుంటున్న ప్రధాన సమస్యలు అడవి పందులు ,కోతుల బెడద ,దొంగల బెడద లేకుండా రైతులకు ఉత్పత్తి వస్తుంది. ఇప్పుడున్న ధర ప్రకారం చూస్కున్న మొక్క పెట్టిన తరువాత మూడు సంవత్సరాలకు పంట వస్తుంది.. ఎకరానికి ఖర్చులు పొగ లక్ష రూపాయలు మిగులుతాయనీ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెబుతున్నారు. దీనికి సంబంధించి రైతులకు అవగాహన కల్పించి ఆయిల్ ఫాం సాగు పై హుస్నాబాద్ కేంద్రంగా చేసే ప్రయత్నం చేస్తున్నాం.. రైతులను చైతన్యం చేసి ఆయిల్ ఫాం సాగుచేసేలా చేస్తాం.. మనం వాడుతున్న ఆయిల్ లో 10 శాతం కూడా ఉత్పత్తి చేసుకోవడం లేదు. ఈ పంట ఎక్కడైనా సాగు చేసుకోవచ్చు.. గుట్టలు కొండలు లో కూడా సాగు చేయవచ్చు. డ్రిప్ ,మొక్కలు కూడా అందిస్తుంది. అంతర్ పంటలు కూడా వేసుకోవచ్చు.. ఉత్పత్తి అయిన దానిని కొనుగోలు చేసి వాటిని తీసే కర్మాగారం కూడా ఏర్పాటు అవుతుంది.. ఏ ప్రభుత్వ అధికారిని సంప్రదించిన ఆ స్కీమ్ ను తీసుకొచ్చే బాధ్యత నాది అని మంత్రి అన్నారు.

## కళాకారులకు ప్రజా కలం అవార్డు..




**మంథని ఆగస్టు 7 (నినాదం న్యూస్)** ముత్తారం మండలం లోని అడవి శ్రీరాం పూర్ గ్రామానికి చెందిన ముగా రవీందర్ కు చెందిన కళాకారుల టీం బుధవారం ప్రజా కళల అవార్డు అందుకున్నారు. హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో ప్రజా నాట్య మండలి, తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో వీరు ఒగ్గు కథను ప్రదర్శించారు. వీరు ప్రదర్శించిన కలకు గాను ప్రజా నాట్య మండలి జాతీయ కార్యదర్శి పల్లె నరసింహ, రాష్ట్ర నాయకులు కన్నం లక్ష్మినారాయణ ల చేతుల మీదుగా జ్ఞాపికను అందజేశారు. తమ కలను గుర్తించి అవార్డు ఇచ్చినందుకు ప్రజా నాట్య మండలి, భాషా సాంస్కృతిక శాఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాకారులు పానుగంటి రవి, మూగ సంపత్, సాదుల సురేష్ తదితరులు పాల్గొన్నారు..

## ఢిల్లీ దీక్షలకు బయలుదేరిన మాలమహానాడు నాయకులు



**బెల్లంపల్లి ఆగస్టు 7 (నినాదం న్యూస్):** ఎస్సి వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు ల పిలుపు మేరకు ఢిల్లీలో 8,9,10 తేదీలలో జరిగే మాలల సామాజిక దీక్షలకు మంచిర్యాల జిల్లా నుండి తెలం గాణ మాల మహానాడు నాయకులు బుధవారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. సామాజిక దీక్షలకు బయలుదేరిన వారిలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్,జాతీయ కార్యదర్శి ధమ్మ నారాయణ,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్ట మధుకర్,రాష్ట్ర అధికార ప్రతినిధి భూపెల్లి మల్లన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రవి కుమార్,జాతీయ నాయకులు బొజ్జ శరత్ రావు, జిల్లా కార్యదర్శి బడుగు తిరుపతి,చెన్నూరు మండల అధ్యక్షులు తోకల రమేష్, మండల కార్యదర్శి బోగే సురేందర్,జిల్లా నాయకులు మంత్రి దేవయ్య, పెండెం సత్తయ్య,కోల మల్లికార్జున్,శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## చేనేత కార్మికులకు మద్దతుగా ఉస్మానియా విద్యార్థి నేతలు

**బెల్లంపల్లి ఆగస్టు 7 (నినాదం న్యూస్)** జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణంలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతు చేనేత కార్మికులకు మద్దతుగా చేనేత వస్త్రాలను దరిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూని వర్సిటీ విద్యార్థి నాయకులు కంచర్ల బద్రి,సునీల్ శెట్టి,జంగిల్ దర్శన్, వలిగొండ నరసింహ,ఉదయ్ కుమార్,తాళ్ల అజయ్, వెంకటేష్, అభిలాష్, శంకర్, అనిల్, సందే ఆన్సర్,శంకర్,పద్మశాలీ సంఘం నాయకులు బింగి బాలరాజ్,బోగ పండు రంగారావు,కటకం పండు పాల్గొన్నారు.

## దేవాదాయ భూములకు హద్దులు నిర్ణయించిన అధికారులు



**కోరుట్ల, ఆగస్టు 07 (నినాదం న్యూస్):** కోరుట్ల పట్టణం వెంకటేశ్వర స్వామి దేవాలయ భూముల సర్వే పూర్తి చేసి హద్దులు ఏర్పాటు చేసిన మునిసిపల్, దేవాదాయ, రెవెన్యూ శాఖ సర్వే అధికారులు. హద్దులు నిర్ణయిస్తున్న అధికారులను స్థానిక కొందరు రియాల్టర్లు అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఉన్నతాధికారులకు లేదా కోర్టును ఆశ్రయించాలని తమ పనికి అడ్డు రావద్దని తెలిపిన ఎమ్మార్వో కిషన్ తెలపడంతో రియాల్టర్లు అడ్డు తొలిగారు. దేవాలయ భూమిని కబ్జా చేసిన వారికి నోటీసులు ఇచ్చి, భూమిని స్వాధీనం చేసుకుంటామని, దేవాదాయ ఖాళీ స్థలాలలో ఎవరైనా నిర్మాణాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ జోనల్ సర్వేయర్ అనిల్ తెలిపారు.

## పట్టుదలతో చదివితే సాధ్యం కానిది లేదు

2వ వార్డ్ కౌన్సిలర్ పసిడ్ల మమత సంపత్



**సుల్తానాబాద్, ఆగస్ట్ 07 (నినాదం న్యూస్):** పట్టుదలతో చదివితే సాధ్యం కానిది ఏది ఉండ దని రెండవ వార్డ్ కౌన్సిలర్ పసిడ్ల మమత సంప త్ స్పష్టం చేశారు. ఈ మేరకు మున్సిపల్ పరిధి లోని సుగ్లంపల్లి తన నివాసం లో నీటిపారుదల శాఖలో సిఏడిఏ ఈ ఈ ప్రతిభను చాటి కొలు వు సాధిం చిన పూసల సాయి చరణ్ ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సంద ర్భంగా సాయి చరణ్ కౌన్సిలర్ మమత సంపత్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. సన్మానం చేసిన వారిలో గుంటి సాగర్, సురేష్ తదితరులు ఉన్నా రు.

## అమ్మ పాలలోనే అమృతం దాగి ఉంది



**మల్యాల, ఆగస్టు 7 (నినాదం న్యూస్)** అమ్మ పాలల్లోనే అమృతం దాగి ఉందని, అందుకే శిశు వులకు తల్లిపాలు ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తాయని మల్యాల గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారి శ్రీకాంత్ అన్నారు. బుధవారం మల్యాల గ్రామపంచాయతీ ఆవరణలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు. పసిపిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు .ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజశ్రీ గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల లోని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**సుల్తానాబాద్, ఆగస్ట్ 07 (నినాదం న్యూస్):** ప్రపంచ తల్లిపాల వారోత్స వాల సందర్భంగా జి ల్లా గవర్నర్ పిలుపు మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో బుధవారం మున్సి పల్ పరిధిలోని గాంధీ నగర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల విశిష్టత పై గ ర్భిణీ స్త్రీలకు,బాలింతలకు అవగాహన కార్యక్ర మం నిర్వహించిన అనంతరం పండ్లు,బ్రెడ్ ప్యా కెట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కో-ఆర్డినేటర్ లయన్ మాటేటి శ్రీనివాస్ మాట్లాడు తూ తల్లిపాల యొక్క ప్రాధాన్యతను తెలుప డానికి ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తా రని,అమృతతుల్యమైన తల్లిపాల లో శిశువు యొక్క సమగ్రాభి వృద్ధికి కావలసిన పిండి పదా ర్థాలు, క్యాల్షి యం, ఐరన్,ఖని జాలు,విటమిన్లతో పాటు వివిధ పోషకాలతో కూడిన ఆహారం స మపాళ్లలో లభిస్తాయని అంతేకాకుండా తల్లి రొ మ్ము పాలు ఇవ్వడం వలన న్యుమోనియా,కా మెర్లు లాంటి వైరస్లను ఎదుర్కోవదాంతో పాటు జీవితకాలం అత్యంత సహజసిద్ధంగా రక్షించే చక్కని టీకాగా పనిచే స్తుందని తద్వార తల్లికి రొమ్ము క్యాన్సర్ మధుమేహం,గుండె పోటు వం టి వ్యాధులు రాకుండా అడ్డుకుంటుందని తెలు పుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తల్లిపాలను తమ బిడ్డలకు అందించి మంచి ఆరోగ్యకర మైన సమాజ నిర్మాణానికి దోహదపడాలని అని అ న్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటే టి సంజీవ్ కుమార్,కోశాధికారి పూసాల సాంబ మూర్తి సభ్యులు ఆడెపు సదానందం,దాసరి ప్ర సాద్,నాగమల్ల ప్రశాంత్ కుమార్ ఏఎన్ఎం శార ద అంగన్వాడి టీచర్లు విజయలక్ష్మి,అంజలి ఆ శా వర్కర్లు స్వరూప, సుగుణలతో పాటు బాలిం తలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్



**బెల్లంపల్లి ఆగస్టు 7 (నినాదం న్యూస్):** భారతీ య జనతా పార్టీ మంచి ర్యాల జిల్లా వ్యాప్తంగా ఎస్సి మోర్చా విభాగం ఆధ్వర్యంలో బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, వేమనపల్లి, నెన్నెల, తాండూరు, కాసపేట, మందమర్రి మండల కేంద్రాల్లో బిజెపి ఎస్సీ మోర్చ మండల శాఖల ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు చేవెళ్ల సభలో ఎస్సి డిక్లరేషన్ చేస్తామని, అంబేద్కర్ అభయహస్తం కింద ప్రతి దళిత కుటుంబానికి 12లక్షల రూపాయలు, దళితులకు పక్కా ఇల్లు నిర్మించుకోవడానికి 5లక్షల రూపాయలు ఇస్తామని గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తకుండా దళితులకు ఇచ్చిన మాటను మరిచి కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే దళితులను వాడుకుంటు దగా చేస్తుందని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దళితులకు తక్షణమే ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే భవిష్యత్తు కాలంలో రాష్ట్రంలోని దళితులందరు మూకుమ్మడిగా కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల ఎస్సి మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు అండగా ఉంటాం : ఆర్డీవో మధుసూదన్



**వెల్గటూర్,ఆగస్ట్ 07(నినాదం న్యూస్):** జాతీయ రహదారి విస్తరణ లో భాగంగా వ్యవసాయ భూములను కోల్పోతున్న జగిత్యాల జిల్లా, స్థంభంపల్లి రెవెన్యూ పరిధిలో గల స్థంభంపల్లి, పాసిగామ, రాయపట్నం గ్రామాల నిర్వాసితులకు అన్ని విధాల న్యాయం జరిగేలా చూస్తానని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ అన్నారు. ఈ మేరకు బుధవారం వెల్గటూర్ లో గల మండల పరిషత్ కార్యాల యంలో స్థంభంపల్లి, పాసిగామ, రాయపట్నం గ్రామాలకు సంబంధించి భూములను కోల్పోతున్న రైతులందరితో సమావేశం నిర్వహించి, మొదటి విడత అవార్డు నోటీసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మధుసూదన్ మాట్లాడుతూ జాతీయ రహదారి (63) విస్తరణలో 68 మంది రైతులకు సంబందించిన 33.8 ఎకరాల భూమిని గుర్తించిన్నట్లు తెలిపారు. రైతులు కోల్పోతున్న భూములకు అక్కడున్న విలువ ఆధారంగా డబ్బులను అందజేసేందుకోసం ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు. ఈరోజు అందజేస్తున్న అవార్డు నోటీసులతో పాటుగా, అక్కడి భూములల్లో ఉన్న చెట్లు, బావు లు, వస్తువుల వివరాలను సేకరించి వాటికీ కూడా నష్టపరిహారం అధించ నున్నట్లు తెలి పారు. కాగా ఈ సందర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ ఇక్కడ ఉన్న వారంతా చిన్న, సన్న కారు రైతులేనని వారంతా వీటిపైనే ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. వారికి ఉన్న అర ఎకరం, ఎకరం భూమిని పభుత్వం జాతీయ రహదారి నిర్మాణం కోసం తీసుకుంటే బ్రతకడం ఎలాగని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎకరానికి అందజేసే నష్టపరిహారంతో వేరొక చోట "పది" గుంటల భూమి కూడా రాదని ఆవే దన వ్యక్తం చేశారు. గతంలో ఇక్కడి (స్థంభంపల్లి )ప్రాంతంలో "ఇతనాల్" ప్రాజెక్టు నిర్మిస్తామని ముందుకు రాగ ఇక్కడి ప్రజలు వ్యతిరేకించి తిరుగుబాటు చేయడంతో అది వెనక్కి వెళ్లిందని గుర్తు చేశారు. ఇప్పుడు కక్ష సాధింపులో భాగంగానే మళ్ళీ ఈ ప్రాంతవాసుల భూములను తీసుకోవడానికి ముందుకు వస్తున్నట్లుగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ తో చాల భూములు కోల్పోయామని, ఉన్న కాస్త "సారవంతమైన "భూములను కూడా దౌర్జన్యంగా తీసుకునే ప్రయత్నం చేయడం రైతులను నట్టేట ముంచినట్లేనని అన్నారు. మా ప్రాంతాలల్లో నుంచి రహదారి విస్తరణ పనులు వేయవద్దని కోరుతూ తహసీల్దార్ శేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రవీందర్రెడ్డి, ఆర్ఐ రాజేశ్వరి పాల్గొన్నారు.

## రహదారులపై పశువుల సంచారం ప్రమాదానికి ఆస్కారం





**మంచిర్యాల టౌన్ ఆగస్టు07 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా పరిసర ప్రాంతాలలో పశు వులు రహదారులకు అడ్డంగా పడుకొని, రహదారులపై నడిచే వాహనదారులకు ఇబ్బం దులు కలుగజేస్తున్నాయి. మంచిర్యాల పట్టణ ప్రాంతానికి దగ్గరలో ఉన్న పాత మంచిర్యాల గ్రామంలో ఎల్లవేళలా పశువులు రహదారుల పై నడిచే వాహనాలకు అడ్డగించి వాహనదారుల ప్రమాదానికి ఆస్కారం ఇచ్చేలా పరిస్థితి ఉండడం బాధాకరం. నస్పూర్ జిల్లా కలెక్టరేట్ వెళ్లే ప్రధాన రహదారి పైన సైతం పశువులు వాహన దారిలో వాహనాలను అడ్డగించి వారికి తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నాయి. సీసీసీ కార్నల్ ప్రాంతం లో సైతం రహదారులపై ప్రయాణించే వాహనదారులకు అడ్డంగా పశువులు అధిక సంఖ్యలో నిలబడి పడుకోని వాహన ప్రమాదా లకు కారణమవుతున్నాయి. పశువులు పెంచు కునే వ్యక్తులు పశువుల సంరక్షణ విస్మరించి ఇష్టరితినా బహిరంగ ప్రదేశంలో వదిలేస్తు న్నారు. ఎందుకంటే గ్రామాల్లో అక్రమంగా పశు వులను ఇష్ట రీతిన బహిరంగ ప్రదేశాలలో మేతకు వదిలి వేసే ఆస్కారం ఉన్నప్పుడు బంజరుదొడ్డిలు గ్రామాల్లో ఏర్పాటు చేశారు. ఎందుకంటే పంట పొలాల్లో పశువులు అక్రమంగా చొరబడి పంట పొలం కనుక మేత మేసినట్టయితే వారి పశువులను బంజరు దొడ్డిలో బంధించి పశువుల యజమాని సదరు రైతుకి జరిగిన నష్టానికి నష్టపరిహారం చెల్లించే విధానం ఉండేది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో బంజరుదొడ్డిలు కనుమరుగయ్యాయి. బంజర దొడ్డిలో లేకపోవడంతో పశువుల యజమానులు పశువులను ఇష్ట రీతిన బహిరంగ ప్రదేశంలో వదిలి పెడుతూ వాహనదారుల ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇంత జరుగుతున్న పురపాలక సంఘం కమిషనర్ ఆయన కింది స్థాయి అధికారులు పశువులు రహదారులపై ఉండడం వలన జరిగే వాహనదారుల ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. ఈ విషయమై మంచిర్యాల పురపాలక సంఘం కమిషనర్ ని చరవాణి ద్వారా మా ప్రతినిధి సంప్రదించగా పశువులు రోడ్లపై సంచరించే విషయం మా దృష్టికి వచ్చిందని, మేము మా సిబ్బందితో కలిసి ప్రత్యామ్నాయ ఆలోచనలు చేసి వాహనదారుల ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటామని ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది.

## 76జీఓ లబ్ధిదారులకు ఇంటి నెంబర్లు కేటాయించాలి..



**బెల్లంపల్లి ఆగస్టు 7 (నినాదం న్యూస్)** బెల్లంపల్లి పట్టణంలో 76జిఓ ద్వారా ఇంటి పట్టాలు పొందిన ప్రతి ఒక్కరికి ఇంటి నెంబర్ లు కేటాయించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు,బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత ఆధ్వర్యంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్ లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతు 76జిఓ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటి నెంబర్ లు ఇవ్వకపోవడం వలన సింగరేణి యాజమాన్యం విద్యుత్ కనెక్షన్ లు తీసివేస్తుండడంతో బెల్లంపల్లి పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. బాదితులకు ఇంటి నెంబర్ లు ఇస్తేనే కరెంట్ మీటర్ లు పొందడానికి వీలు అవుతుందని కలెక్టర్ ను కోరారు. సంబంధిత మున్సిపల్ కమీషనర్ కు ఆదేశాలు జారీ చేయాలని ఆయనను కోరారు. అదేవిధంగా కొత్తగా ఇంటి నిర్మాణం చేసుకునే వారికి కూడా ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే విధంగా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కౌన్సిలర్ లు గెల్లి రాజలింగు,గడ్డం అశోక్ గౌడ్,కొమ్ముల సురేష్,నాయకులు నెల్లి రమేష్,సూరం బానేష్,ఎలిగేటి శ్రీనివాస్,కమీషనర్ కె శ్రీనివాసా రావు,టిపిఓ చంద్రశేఖర్,ఆర్ఓ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# పాఠశాలలు ఇక పరిశుభ్రం

- విద్యార్థుల సంఖ్య కనుగుణంగా నిధుల కేటాయింపు
- తొలగనున్న ఇబ్బందులు 16
- ఉత్తర్వులు జారీ చేసిన అధికారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు




**కోదాడ,ఆగస్టు 7 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను తొలగించిన తర్వాత పారిశుధ్య పనుల నిర్వహణ ఇబ్బందిగా మారింది. గత ప్రభుత్వము స్కావెంజర్లను తొల గించడంతో పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు ముందుకు సాగడం లేదు. గ్రామాల్లో, పట్ట ణాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య పనుల బాధ్యత గ్రామపంచాయతీ కార్మికులకు అప్పగించారు. పని భారంతో వారుపాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు అంతగా ఆసక్తి చూపటం లేదు. దీంతో పాఠశాలల ఆవరణలో చెత్తాచెదారం పేరుకు పోతుంది. స్కావెంజర్లు లేక ఒకవైపు పారిశుధ్య కార్మికులు రాకపోవడము పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులకు సమస్యగా మారింది. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులే కూలీలతో పారిశుధ్య పనులు చేయించుకుంటున్నారు. అందుకు సంబంధించి కూలీ పైకం కూడా వారే ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే పాఠశాలల శుభ్రతకు ప్రభుత్వము ప్రత్యేక నిధులు కేటాయించింది. పది మాసాలకు సంబబంధించి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నిధులు కేటాయించింది. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నెలకు కనిష్టంగా రూ.3వేలు, గరిష్టంగా రూ.20వేలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్లలో మరుగుదొడ్లు, ఆవరణ శుభ్రత, మొక్కలకు నీరు పోసేందుకు పాఠశాల సౌకర్యాల నిర్వహణకుగాను గ్రాంటు అందజేస్తారు. జిల్లా మినరల్ ఫండ్ ట్రస్ట్ నుంచి ఈ నిధులు. విడుదల చేసి ఆదర్శ కమిటీ ఖాతాల్లో జమ చేస్తారు. సమగ్ర శిక్ష కింద అందిస్తున్న కాంపోజిట్ స్కూల్ గ్రౌండ్కు అదనంగా నిధులు ఇస్తారు. శుభ్రతకు సంబంధించిన మెటీరియల్ ఖర్చును దీని నుంచి భరించాలి. ఉన్నతాధికారులకు వినతి పత్రాలను అందజేశారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య సమస్య తీవ్రమైనందున పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వము ఈ మధ్యకాలంలో బాధ్యతలను అమ్మ అదర్శ కమిటీలకు అప్పగిస్తూ ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. ఒకటి నుండి 30 మంది విద్యార్థులు పాఠశాలల్లో ఉంటే నెలకు రూ.3వేలు పారిశుధ్య పనులకు నిధులు మంజూరు చేస్తారు. 31 నుండి 100 మంది విద్యార్థులు పాఠశాలల్లో ఉంటే రూ.6వేలు నిధులు కేటాయిస్తారు. 101 నుండి 250 మంది విద్యార్థులు పాఠశాలల్లో ఉంటే నెలకు రూ.8వేలు, 251 నుండి 500 మంది విద్యార్థులు ఉంటే నెలకు రూ.12వేలు, 501 నుండి 750 మంది విద్యార్థులు పాఠశాలల్లో ఉంటే నెలకు రూ.15వేలు, 750 మంది కంటే ఎక్కువ మంది ఉంటే నెలకు రూ.20వేలు పాఠశాలల పరిశుభ్రతకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తారు. నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 700 ప్రాథమిక, 81 ప్రాథమికోన్నత, 217 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1126 ప్రాథమిక, 128 ప్రాథమికోన్నత, 229 ఉన్నత పాఠశాలలో ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 48 ప్రాథమిక, 70 ప్రాథమిక ఉన్నత, 171 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ప్రత్యేక నిధులకు సంబంధించి జీవో జూలై 30న విడుదల చచేశారు. జీవో 21 ప్రకారము పాఠశాలలో పారిశుద్ధ్య పనులకు ప్రత్యే నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వము స్కావెంజర్లను తొలగించిన నేపథ్యంలో మూడేళ్లుగా పారిశుధ్యం పనులకు నిధులు లేక ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు వడ్డారు. నిధులు మంజూరు చేయడంతో పాటు స్కావెంజర్లను కూడా నియమిస్తే బాగుంటుందని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

## చేనేత కార్మికులకు మంచి రోజులు రానున్నాయి

**పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి - ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 07 (నినాదం న్యూస్):** చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచి రోజులు రానున్నాయని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి ఉపాధ్యక్షులు సా యిరి మహేందర్ అన్నారు. మున్సిపల్ పరిధిలో ని గాంధీ నగర్ లో గల చేనేత సహకార సొసైటీ నందు జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరిం చుకొని యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మే ర్గ యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్య క్రమానికి జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి ,ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్ పాల్గొని కా ర్మికుల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి స్వీట్లు పంపిణీ చేసారు. అనంతరం చేనేత కార్మికులు, మహిళ చేనేత కార్మికురాళ్లను ఘనంగా సన్మా నించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ చేనేత నూలు వస్త్రాలపై కేంద్రం జీఎస్టీ ని ఎత్తివే యాలని డిమాండ్ చేశారు. సుల్తానాబాద్ సొసై టీ పరిస్థితిని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లా మని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సంబంధిత మంత్రులు అధికారులతో మాట్లాడి త్వరలోనే సుల్తానాబాద్ లోని గాంధీనగర్ చేనే త సొసైటీని తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పి స్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.ఎంతో మంది చేనేత కార్మికులు ఉపాధి లేక ఆత్మహ త్యలు చేసుకుంటున్న సందర్భంలో ప్రభుత్వం చేనేత కార్మికులపై ప్రత్యేక చర్యలు తీసుకొని వారి అభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వాన్ని కో రారు. ఎంతోమంది గ్రామాల్లో చిన్న వ్యాపారు లు సైకిళ్లపై బట్టలు పెట్టుకొని అమ్ముతున్న వారి కి ద్విచక్ర వాహనాలు ప్రభుత్వం ఇవ్వాలని డి మాండ్ చేశారు.చేనేత సొసైటీ కి సంబంధం లేకుండా 52 ఏళ్ళు నిండిన పద్మశాలి కులస్తులకు పింఛన్లు ఇచ్చేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండ ము రళి,చిప్ప భాస్కర్,గాదాసు రవి,సామల హరికృ ష్ణ, తుమ్మ రాములు,సామల రాజేంద్రప్రసాద్, గుండ లక్ష్మీనారాయణ,సుంక చంద్రయ్య, కామ ని వెంకటరమణ,ఎలిగేటి రమేష్, కామని రాజేం ద్రప్రసాద్దాడం లింగమూర్తి, జంజీరాల లక్ష్మణ్, సుంక శ్రీధర్, కుర్మ అరుణ్, ఎల్లే శివ, సుంక మ హేష్, కార్మికులు గోలి పద్మ, దాసరి శాంతమ్మ, బండి శాంతమ్మ ,రంగమ్మ,శోభ చంద్రమౌళి, చక్ర పాణి,తదితరులు పాల్గొన్నారు.

## దశలవారీగా సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధి

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు - అమృత్ 2.0 పథకంలో భాగంగా 18.40 లక్షల వ్యయంతో నిర్మించే వాటర్ ట్యాంకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**



**సుల్తానాబాద్, ఆగస్ట్ 07 (నినాదం న్యూస్):** దశలవారీగా సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధి చే స్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం సుల్తానాబాద్ పట్టణంలో ఏమిదో వార్డు మార్కం డేయ కాలనీలో అమృత్ 2.0 పథకంలో భాగంగా అమృత్ 2.0 ప్యాకేజీ 18.40 ద్వారా నిర్మించే భారీ వాటర్ ట్యాంకుకు పెద్దపల్లి ఎమ్మెల్యే చిం తకుంట విజయ రమణారావు శంకు స్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా నని అందులో భాగంగానే దశలవారీగా సుల్తా నాబాద్ పట్టణ అభివృద్ధి చేస్తున్నామని అన్నా రు.అభివృద్ధిలో భాగంగా తొమ్మిది కోట్ల పనుల ను టెండర్లు పూర్తి అయ్యింది అని,ఆగస్టు చివరి వారంలో పనులు ప్రారంభిస్తామని అన్నారు.రా ష్ట్రవ్యాప్తంగా రుణమాఫీ జరగడంతో రైతులం దరూ సంతోషంగా ఉన్నారని మూడో విడత రు ణమాఫీ కూడా ఆగస్టు 15న పూర్తిచేస్తామని అ న్నారు. రాబోయే రెండు సంవత్సరాల కాలంలో ప్రతి వాడవాడన సీసీ రోడ్డు డ్రైనేజీలు నిర్మించ డమే లక్ష్యంగా పనిచేస్తామని, తెలంగాణ ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో సుల్తానా బాద్ పట్టణానికి సరిపడా నిధులు సమకూరు స్తానని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్

చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతటి అన్న య్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు,ధననాయక్ దామోదర్ రావు,సాయిరి మహేందర్,పన్నాల రాములు,మండల శాఖ అధ్యక్షుడు సతీష్, పట్ట ణ అధ్యక్షుడు అబ్బాయి గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు చింతల సునీత రాజు,దున్నపోతుల రాజయ్య,గుర్రాల శ్రీనివా స్,గోపి,తిరుపతి,నిషాద్ రఫిక్,దుగ్యాల సంతోష్ రావు, మండల రమేష్, అమీరీ శెట్టి రాజలింగు, తిరుపతి,కోట శ్రీనివాస్ తోపాటు కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తలు,మున్సిపల్ ఇబ్బంది తదిత రులు పాల్గొన్నారు.